నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం
29 మే
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు



# ఏపీలో 'జూన్ 1' వివాదం..!

జూన్ 1 వచ్చేస్తోంది. మళ్లీ సామాజిక పింఛన్ల గోల మొదలైంది. ఈసారి ఈ పింఛన్లు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తారా లేక పంపిణీ చేస్తారా అనే విషయంపై వివాదం మొదలైంది. దీనిపై అధికారుల్లో కూడా తర్జనభజన జరుగుతోంది. వాలంటీర్లు వైసీపీకి అనుకూలంగా ఉన్నారని అభియోగంతో ఎన్నికల కమిషన్ పింఛన్ల పంపిణీలో కొన్ని మార్పులు సూచించింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో వాలంటీర్ల ద్వారా వీటిని పంపిణీ చేయించవద్దని ఆదేశించింది. అయితే పింఛన్లు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కొంతమందికి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం వల్ల కూడా ఇక్కట్లు పడ్డారు. ఎన్నికలు అయిపోయిన తరుణంలో మిగిలింది లెక్కింపే కనుక జూన్ నెల పింఛన్లు గతంలో మాదిరిగా వాలంటీర్ల ద్వారా ఇప్పించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక
సూర్య బ్యూరో

## ఈ సారి పింఛన్ల పంపిణీలో ఏం జరుగుతుంది?
## ఎన్నికలు పూర్తయ్యాయి. వలంటీర్ల ద్వారా పింఛన్లు ఇప్పించండి
## వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలి

ఇక, ఇప్పుడు జూన్ 1 వస్తోంది. మరో నాలుగు రోజుల్లో 60 లక్షల మందికి సామాజిక పింఛన్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పుడు ఏం చేస్తారు? ప్రతి నెల 1వ తేదీ అనగానే ఏపీలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసే వలంటీర్లు గుర్తుకు వస్తారు. వృద్ధులు, ఒంటరి మహిళ లు, దివ్యాంగులకు.. ఈ వ్యవస్థ బాగానే అందుబాటులోకి వచ్చింది. అయితే.. వలంటీర్లు వైసీపీకి అనుకూలంగా ఉన్నారన్న ఫిర్యాదులు రావడంతో కేంద్ర ఎన్నికల సంఘం ఏప్రిల్, మే నెలల్లో వలంటీర్ల వ్యవస్థను సుప్తచేతనావస్థలో ఉంచింది. వారు నిర్వహిస్తున్న అన్ని ప్రధాన విధులకు దూరం పెట్టాలని ఆదేశించింది. తద్వారా వైసీపీ చేస్తున్న వలంటీర్ రాజకీయాలకు ఎన్ని కల సంఘం ముకుతాడు వేసిందని ప్రతిపక్షాలు కూడా హర్షించాయి. దీంతో ఫెయిర్ ఎలక్షన్స్ జరుగుతాయని పేర్కొన్న విషయం తెలిసిందే! అయితే.. ఈ విషయంలో ప్రతిపక్షాలను ఇరుకున పెట్టేలా అధికార పక్షం చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. వలంటీర్లను మిగతా 3వ పేజీలో




## ఉదయం 5 గంటలకే
# కౌంటింగ్ కేంద్రాలకు చేరాలి

### జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓట్ల లెక్కింపు విధులు కేటాయించిన ఉద్యోగులు బాధ్యతగా జిల్లాలోని సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్, మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి రాజకుమారి, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ మరియు గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తో కలసి ఓట్ల లెక్కింపు విధులు కేటాయించిన ఉద్యోగులకు సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు ప్రక్రియపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు, జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు జూన్ 4వ తేది ఆచార్య నాగర్జున యూనివర్సిటీలోని మిగతా 3వ పేజీలో

# సైలెంట్ ఓటే డిసైడింగ్ ఫ్యాక్టరా!?

ఓట్ల కౌంటింగ్ సమయం దగ్గర పడేకొద్ది గెలుపు ఓటములపై జిల్లాలో జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఈసారి జరిగిన సైలెంట్ ఓటింగ్ ఎవరి కొంప ముంచుతుందోనని అభ్యర్థులు కలవర పాటుకు గురవుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అనేక ఫేక్ సర్వేలు, ఓటింగ్ శాతాలు పోటీలో ఉన్న అభ్యర్థులను తత్తర పాటుకు గురిచేస్తున్నాయి. దీంతో ఓటింగ్ విశ్లేషణ అంశాలు రోజురోజుకీ మారుతున్నాయి. ఈ తరుణంలో లెక్కలు వేసుకుంటూ అభ్యర్థులు టెన్షన్తో కాలం గడుపుతున్నారు. సౌండ్ చేసే ఓటర్ల వల్ల అధికారం దక్కిన దాఖలాలు కూడా లేవు. ఇప్పుడు తమ ప్రమాణ స్వీకారం చేస్తున్నామని అధికార వైసిపి, ప్రమాణ స్వీకారం చేసేది తామేనని కూటమి పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమాల ద్వారా సౌండ్ చేస్తూ కాలం గడుపుతున్నారు. ఏ పార్టీ ప్రమాణస్వీకారం చేస్తుందో జూన్ 4న తేదీ తేలిపోనుంది...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో







## పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్లపై
# హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మాచర్ల ఎమ్మెల్యే, వైకాపా అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టు మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 6 వరకు ఆయనపై ఎలాంటి చర్యలు చేపట్టొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈవీఎం లు ధ్వంసం చేసిన కేసులో జూన్ 6 వరకు పిన్నెల్లిని అరెస్ట్ చేయొద్దంటూ ఇప్పటికే ధర్మాసనం స్పష్టం చేసింది. మాచర్ల హింసలో పోలీసులు నమోదు చేసిన ఇతర కేసుల్లోనూ ఆ తేదీ వరకూ ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జూన్ 6కు వాయిదా వేసింది.

**సోమవారం జరిగిన వాదనలిలా ఉన్నాయి**

పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై నమోదైనవి తీవ్ర కేసులని, అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ముందస్తు బెయిలు ఇవ్వొద్దని ఫిర్యాదుదారులు నంబూరి శేషగిరిరావు, చెరుకూరి నాగశిరోమణి తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు ఇంప్లీడ్ పిటిషన్ వేసి హైకోర్టులో సోమవారం వాదనలు వినిపించారు. పిటిషనర్ (పిన్నెల్లి) పూర్వ చరిత్రను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజున మిగతా 3వ పేజీలో

## మధ్యాహ్న భోజన నిర్వాహకులు చిత్తశుద్ధితో పని చేయాలి

### మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర



నూజెండ్ల మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు ఎండిఎం మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించటంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు చిత్తశుద్ధితో పనిచేయాలని మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం మరియు వంటల పోటీలు



నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో ఇంకా 30% పౌష్టికాహార లోపంతో కనిపిస్తున్నారని వారికి తప్పకుండా పోషక విలువలతో కూడిన నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని తప్పకుండా అందచేయాలని, వంట చేసే సమయంలో పరిశుభ్రత పాటించాలని పదార్థాలు వండేటప్పుడు పోషక విలువలు కోల్పోకుండా ఎలా వండాలో వంటి విషయాలను %ఫ్రాం% మరియు వీడియోల రూపంలో ఎంఈఓ వివరించారు. ఈ కార్యక్రమం చివరిలో మధ్యాహ్న భోజన నిర్వహకుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది మరియు సీఆర్పీస్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.

## విత్తన షాపులపై విజిలెన్స్ దాడులు



మాచర్ల మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డీలర్లు విత్తనాల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రామచంద్రారెడ్డి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు.ఎస్సై రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విత్తన కంపెనీల నుండి డీలర్లు విధిగా ఫారం-సి అనుమతి పత్రాన్ని తప్పకుండా పొంది ఉండాలన్నారు.

నిషేధిత బీజీ-3, బిజీ-4 విత్తనాలను అమ్మకాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఫారం-సి పొందని డీలర్ల నుండి రూ.90 వేల విలువైన విత్తనాలను స్వాధీనం చేసుకొని వ్యవసాయ అధికారులు ఆధీనంలో ఉంచినట్టు ఆయన పేర్కొన్నారు. డీలర్లు కాలం చెల్లిన విత్తనాలు, పురుగుమందులను దుకాణాలలో ఉంచకూడద న్నారు.ఈ దాడుల్లో విజిలెన్స్ ఏవో రమణ కుమార్, మండల వ్యవసాయ అధికారి కే లక్ష్మారెడ్డి, సిబ్బంది ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# జామకాయలో పోషకాలు అధికం

### జామకు ఏ మందులు పెట్టి మాకు పెట్టాల్సిన అవసరం లేదు

### షుగర్ వ్యాధిగ్రస్తులకు జామకాయ ఎంతో మేలు

### జామకాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు



పెదకూరపాడు మేజర్ న్యూస్: మనలో చాలామంది అధిక ధరలు ఉన్న పండ్లు మంచి రంగులో ఉండే పండ్లు మాత్రమే మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావిస్తారు ఎంత ఎక్కువ ధర పెట్టి కొంటే ఆ పండు అంత మంచిదని భావిస్తూ ఉంటారు కానీ ఆ పండ్లలో అన్నిటికంటే జామ పండు మేలైన పండని నిపుణులు చెబుతున్నారు పది రకాల పండ్లను తినడానికి ఒక జామ పండును తింటే మన శరీరానికి కావలసిన పోషకాలన్నీ లభిస్తాయని వారు చెబుతున్నారు జామ పండు మనకు సంవత్సరం అంతా లభిస్తుంది చాలా తక్కువ ధరలో లభిస్తుంది. ఎవరైనా దేనిని సులభంగా కొనుగోలు చేసి తీసుకోవచ్చు జామ చెట్లను పెంచడానికి ఎక్కువగా ఎరువు పురుగు మందులు వాడాల్సిన అవసరం ఉండదు ఇతర పండ్లను పూర్తిగా పాకానికి రాకముందే సేకరించి కార్బన్ పెట్టి మగ్గించి వ్యాపారస్తులు అమ్ముతుంటారు కానీ జామకాయలను మనం పాకానికి రాకముందే కోయలేము పాకానికి రాణి జామకాయలను మనం అసలు తినలేము కనుక వీటిని మనం అసలు కల్తీ చేయలేమని వీటిని తీసుకోవడం వల్ల మనం చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెప్తున్నారు 100 గ్రాముల జామకాయలు 45 నుండి 50 క్యాలరీల శక్తి 200 మిల్లి గ్రాముల విటమిన్ సి ఉంటుంది మామిడికాయ అరటి పండ్లను తినటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిల వెంటనే పెరుగుతాయి కాని జామకాయలను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి అలాగే జామపండును తీసుకోవడం వల్ల జీరణ శక్తి మెరుగుపడుతుంది మలబద్ధక సమస్య తగ్గుతుంది గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది జలుబు దగ్గు వంటి సమస్యలను మన దరి చేరకుండా ఉంటాయి జామకాయలను తినడం వల్ల పనితీరు మెరుగుపడుతుంది రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది శరీరంలో ఇన్ ఫ్లేమోషన్ తగ్గుతుంది క్యాన్సర్ కంటి ప్రాణాంతక వ్యాధుల భారీ పడకుండా ఉంటాము ఈ విధంగా జామకాయలు మన ఆరోగ్యానికి ఎన్నో మేలు చేస్తాయని వీటిని రోజుకు ఒకటి చొప్పున అందరూ తప్పకుండా తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు





నరసరావుపేట మేజర్‌న్యూస్: నియోజకవర్గం లోని తెలుగుదేశంపార్టీ అభ్యర్థి అరవిందబాబు ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకబిరామారావు 101వ జయంతి వేడుకలు పురస్కరించుకొని గృహ నిర్బంధంలో ఉన్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు గృహము లో అన్న నందమూరి తారక రామారావు జయంతి వేడుకలును తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయ కులు, కార్యకర్తలు, జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, ఎస్టి ఎస్సీ బీసీ సెల్ అధ్యక్షులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు సేవలు సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఏ ఒక్కరు తెలుగువారు మర్చిపోలే నటువంటి సేవలు తెలుగు రాష్ట్రాలకు అందించారు. ఆయన సేవలను కొనియాడుతూ రాబోయే రోజుల్లో అన్న నందమూరి తారక రామారావు కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదుని అంకితం చేయాలని మరియు జూన్ 4న ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని నందమూరి తారకరామారావు రామ రాజ్యాన్ని తీసుకొస్తామని తెలియజేయడం జరుగుతుందన్నారు.

## వైభవంగా ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు

బొల్లాపల్లి మేజర్‌న్యూస్: తిరుగులేని ప్రజా నాయకుడు నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు మండల నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నిండుగా ప్రకాశించిన తెలుగు వెలుగు అన్న నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి భారీ కేకును కట్ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు సినిమా రంగంలోనూ,రాజకీయరంగంలోనూ తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు.ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఆయన ఘనత చిరస్మరణీయమన్నారు.రాజకీయపరంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పొందుగుల చెక్‌పోస్ట్‌లో మద్యం పట్టివేత



దాచేపల్లి మేజర్ న్యూస్: మండలంలోని పొందుగల గ్రామ శివారులో గల బోర్డర్ నందు పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మైలు రవి కుమార్ తండ్రి వేణు గోపాలరావు, పల్లేకారులు, చెరుకుపాలెం, అచ్చంపేట మండలం అనునతను పల్లెవెలుగు బస్ లో మ్యాన్షన్ హౌస్ 750 ఎంఎల్ మొత్తం 33 బాటిల్స్ వాటి విలువ 22,770గా అక్రమ రవాణా చేయుచుండగా సమాచారం మేరకు ఎస్సై సంధ్యారాణి, సిబ్బంది కలిసి మంగళవారం పట్టుకొవడం జరిగిందని, సి.ఐ సురేంద్రబాబు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేస్తామని, చట్టానికి విరుద్ధంగా , అక్రమ వ్యాపారాలకు దారితీస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు. ఆయనతోపాటు ఎస్ఐ డి. శివ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు, సిబ్బందిపై వచ్చే ఫిర్యాదులపై విచారణ

- జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ విచారణ చేపడుతుంది
- సంస్థ చైర్మన్ రిటైర్డ్ జడ్జి నిరంజన్




**మంగళగిరి టౌన్ మేనేజర్ న్యూస్**

పోలీస్ శాఖలోని కానిస్టేబుల్ స్థాయి నుండి డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారి వరకు వచ్చే ఫిర్యాదులపై విచారణ చేపడుతుందని జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికారి సంస్థ గుంటూరు, చైర్మన్ రిటైర్డ్ జడ్జి నిరంజన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిస్టిక్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీస్ (పరిపాలన & విధానం) అథారిటీల ఏర్పాటు పనిచేయడం గురించి గుంటూరు ప్రధాన కేంద్రంగా గుంటూరు పల్నాడు బాపట్ల ప్రకాశం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల అధికార పరిధిగా కాజా గ్రామం లోని లాస్య రెసిడెన్సి 2 లో 106 అండ్ 107 ఫ్లాట్ నెంబర్లలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అథారిటీ చైర్మన్ నిరంజన్ తెలిపారు. చైర్మన్ తో సహా ముగ్గురు సభ్యులు ఉంటారని అన్నారు. మంగళవారం కాజా లోని లాస్య రెసిడెన్సి లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిరంజన్ మాట్లాడుతూ ముఖ్యంగా పోలీస్ కస్టడీలో జరిగే మరణాలు, అత్యాచారాలు అదేవిధంగా పోలీస్ కస్టడీలో తీవ్రమైన గాయాలు, పోలీసులచే బలవంతపు వసూళ్లు, పోలీసులచే ఇండ్లు భూ ఆక్రమణలు, పోలీస్ అధికారులు వారి అధికారాన్ని దుర్వినియోగం పరచటం లాంటి పై ప్రాధికార సంస్థ విచారణ చేపడుతుందన్నారు. ఇది ఇలా ఉండగా అస్పష్టమైన ఆకాశరామన్న ఫిర్యాదులు మారుపేరుతో కూడిన విలువలేని చేతి వ్రాత అస్పష్టమైన ఫిర్యాదులు, సంఘటన జరిగి ఒక సంవత్సరం కాలం ముగిసిన తర్వాత నియమాలు కార్మికుల లేదా పారిశ్రామిక వివాదాలు పై ఫిర్యాదులు స్వీకరించడం జరగదని నిరంజన్ తెలిపారు.జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ అధికార పరిధి ( గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలు) ఈ సమావేశంలో జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ సభ్యులు అడిషనల్ ఎస్పీ (రిటైర్డ్) కే రఘు, సి ఆర్ డి ఏ డిప్యూటీ డైరెక్టర్ (రిటైర్డ్) చెన్నకేశవులు పాల్గొన్నారు.

# సైలెంట్ ఓటే డిసైడింగ్ ఫ్యాక్టరా!?

- సౌండ్ చేస్తున్న ఓటు
- అధికారం దక్కే దెవరికి ?
- ఓటింగ్ పై జిల్లాలో చర్చోప చర్చలు
- ఓటరు పట్టం ఎవరికో తేలేది జూన్ 4నే

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గొంతుక ఉన్న వారు సమాజంలో ఉన్నారు. వారు ఒకటికి పదిసార్లు తమ భావాలను బిగ్గరగా గొంతు విప్పి చెబుతారు. . వారికి మద్యమాలు కూడా సహకరిస్తాయి. మరి గొంతు లేని వారి భావన ఏమిటి అది ఏమి చెబుతోంది అంటే అక్కడే టెన్షన్ ఎవరికైనా స్టార్ట్ అయ్యేది.ఎపుడూ కూడా సౌండ్ చేసే ఓటు వల్ల అధికారం దక్కిన సూచనలు లేవు. సైలెంట్ ఓటింగే ఎవరికైనా పవర్ ని అప్పగించేది. అలా చూస్తే ఏపీలో సౌండ్ ఓట్లు ఎన్ని సైలెంట్ ఓట్లు ఎన్ని అన్న చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. పోలింగ్ కి ముందూ తరువాత కూడా సౌండ్ చేస్తున్న ఓటింగ్ అంతా వైసీపీ వ్యతిరేక ఓటేనని అంటున్నారు. ఆ ఓట్లను చూసి అధికారంలో ఉన్న వైసీపీ ఓటమి పాలు అవుతుందని అనుకుంటే పొరపాటు అని అంటున్నారు. నిజానికి ఓకల్ సెక్షన్లలో అధిక శాతం వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారని ఆ పార్టీ అంగీకరిస్తోంది. వీరంతా అర్బన్ లో ఉంటారని వీరి మీద రకరకాలైన ప్రభావాలు అధికం అని అంటున్నారు. ఇక అర్బన్ ఓటర్లలోనే ఉద్యోగులు విద్యావంతులు నిరుద్యోగులు సహా కీలక వర్గాలు అన్నీ ఉన్నాయని అంటున్నారు. వీరిలో ఎక్కువ భాగం ఓట్లు కూటమి పడతాయని కూడా అంగీకరిస్తున్నారు. అయితే వైసీపీకి ఉన్న నమ్మకం అంతా రూరల్ ఓటింగ్ మీదనే. వీరంతా గొంతు లేని వారు సైలెంట్ ఓటర్లు అని అంటున్నారు. వీరిని ఏ మీడియా పరిగణనలోకి తీసుకోదని అంటున్నారు

కానీ వారే ఎవరి రాజకీయ జాతకాన్ని అయినా కీలకమైన మలుపు తిప్పగలిగే సత్తా గలిగిన వారు అని అంటున్నారు. ఏపీలో మొత్తం నాలుగు కోట్ల 14 లక్షలకు పైగా ఓటర్లు ఉంటే ఇందులో అత్యధిక శాతం మూడు కోట్లకు పైగా పల్లె జనాలే ఉన్నారని వైసీపీ లెక్క చెబుతోంది. అలాగే మహిళా ఓటింగ్ కూడా ఏపీలో ఎక్కువ అని. అది ఈసారి బాగా జరిగింది అని గుర్తు చేస్తోంది. సైలెంట్ ఓటింగ్ అన్నది 2019లో వైసీపీ ప్రభంజనానికి దారి తీసిందని ఈసారి కూడా అదే జరిగి తీరుతుందని ఆ పార్టీ నమ్మకం వ్యక్తం చేస్తోంది. అర్బన్ ఓటింగ్ ఎంత బాగా జరిగినా దాని పరిమితులు దానికి ఉన్నాయని కూడా చెబుతోంది. దాంతో ఓటర్ల విషయంలో ఎవరికీ అందరి విశ్లేషణలు ఉన్నాయని చెబుతున్నారు. ఇండియాలో స్టాచ్యూ ఆఫ్ లిబర్టీని చూశారా? ఈ విషయాన్ని విస్మరించి తామే గెలుస్తామని కూటమి అంటోందని చెబుతున్నారు. మాట్లాడేవారు అంతా వైసీపీ ఓటమి పాలు అవుతుందని అంటే దానిని మైండ్ గేంగా మారుస్తోంది టీడీపీ కూటమి అని అంటున్నారు. ఏది ఏమైనా తమకు పాజిటివ్ ఓటింగ్ ఈసారి జరిగిందని అది సైలెంట్ ఓటింగ్ అని వారు చెబుతున్నారు మాట్లాడని గొంతుకలే తమకు బలం బలగం అని వైసీపీ పూర్తి నమ్మకంతో ఉంది. మరి వైసీపీ నమ్మకం ప్రకారం సైలెంట్ ఓటింగే డిసైడింగ్ ఫ్యాక్టర్ అయితే అధికారం తిరిగి ఫ్యాన్ పార్టీ సొంతం అవుతుంది. కానీ ఆ మాట్లాడని వారు సైతం యాంటీగా ఓటు చేసే అపుడు కథ కంప్లీట్ అవుతుంది.

## పొన్నూరులో కిశోర బాలిక మాసికా దినోత్సవం



**పొన్నూరు మేజర్ న్యూస్**

పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పొన్నూరు సెక్టార్‌లోని ఎస్టి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం కిశోర బాలిక మాసికా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు సెక్టార్ సూపర్వైజర్ కె. శ్యామల పాల్గొని మాట్లాడుతూ ఋతుక్రమం-ఆరోగ్యం- పరిశుభ్రత పై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. 11- 18 ఏళ్ల వయసులోపు బాలికలు ఐరన్ ప్రోటీన్ సమృద్ధిగా ఉండే మంచి సమతుల ఆహారం తీసుకోవాలని శుభ్రమైన లోదుస్తులు వేయాలని క్రమం తప్పకుండా శానిటరీ ప్యాడ్లు మార్చాలని తదితర ఆరోగ్య సూత్రాలను కార్యక్రమంలో తెలియజేశారు. "పీరియడ్ ఫ్రెండ్లీ వరల్డ్"డే పై పలు అంశాలను వివరించి బాల్యవివాహాలు, గుడ్డు టచ్- బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేసి అనంతరం ర్యాలీ ప్రదర్శన గావించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయం 5గంటలకే కౌంటింగ్ కేంద్రాలకు చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

వివిధ విభాగాలలో కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి , సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గం ఓట్లు లెక్కింపుకు వేర్వేరుగా 14 టేబుళ్ళు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతి టేబుల్‌కు కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ను నియమించటం జరిగిందన్నారు. జూన్ మూడవ తేదిన జరిగే రెండవ ర్యాండమైజేషన్ లో కౌంటింగ్ సిబ్బందికి అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించటంతో పాటు ఈవియం , పోస్టల్ బ్యాలెట్ ల కౌంటింగ్ విధులు కేటాయించటం జరుగుతుందన్నారు. కౌంటింగ్ విధులు కేటాయించిన ఉద్యోగులు జూన్ 4వ తేది ఉదయం 5.00 గంటల సమయానికి ఖచ్చితంగా ఆచార్య నాగర్జున యూనివర్సిటీకి చేరుకోవాలన్నారు. ఈవీఎం ఓట్లు లెక్కింపుకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ కంట్రోల్ యూనిట్ లో పోటీలో ఉన్న అభ్యర్థుల సీరియల్ నెంబరు వారీగా ఫలితాలను జాగ్రత్తగా నమోదు చేయాల్సి వుందన్నారు. రెండవ దఫా శిక్షణ జూన్ 3వ తేదీన ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో చేపట్టడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఈవీఎంలకు సంబంధించి కంట్రోల్ ప్యానెల్ లోని ఫలితాలు వెల్లడించేందుకు నిర్వహించే ప్రక్రియ, కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు నిర్వర్తించాల్సిన విధులపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం జరిగింది. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు మరియు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజ్యలక్ష్మీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు పొన్నూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి లక్ష్మీకుమారి, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి మరియు ప్రత్తిపాడు నియోజవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీకర్, ఎల్ ది యం మహిపాల్ రెడ్డి, శిక్షణ నోడల్ అధికారి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని

# వేళాంగిని మాతకు ముడుపులు



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** జూన్ నాలుగో తారీఖున వెలబడనున్న ఎన్నికల ఫలితాలలో ఉమ్మడి కూటమి అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ అదేవిధంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రాజధాని ప్రాంత తెలుగుదేశం నేత పులిచిన్న ముడుపులు చెల్లించారు. మంగళవారం తమిళనాడులోని వేలంగిని మాత దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోకాళ్ళపై వేలంగిని మాత్రం దర్శించుకుని చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో జీవించాలని అదేవిధంగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని వేడుకున్నట్లు తెలిపారు.ఆంధ్ర రాష్ట్రం బాగుండాలన్న ,యువతకి ఉద్యోగ-ఉపాధి దొరకాలన్న ,మన రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా , మన రాజధాని అమరావతి నిర్మాణం కొనసాగాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గద్దెపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

# ఏపీలో 'జూన్ 1' వివాదం..!

(మొదటి పేజీ తరువాయి)

కట్టడి చేసిన సర్కారు.. పింఛను దారులకు ఇవ్వాల్సిన పింఛన్లను ఇవ్వడంలో ముప్పుతిప్పలు పెట్టిందనే వాదన వచ్చింది. ఏప్రిల్ 1-3 వరకు అసలు పింఛన్లే ఇవ్వలేదు. తర్వాత.. పింఛను దారులను గ్రామ, వార్డు సచివాలయాలకే పిలిచి ఆరు రోజుల పాటు పంపిణీ చేశారు. ఈ క్రమంలో ఎండల వేడి తాళలేక.. ఆ ఒక్క నెలలోనే 33 మంది వృద్ధులు మృతి చెందారని అధికారిక లెక్కలే చెప్పాయి. వీటిని ప్రతిపక్షాలపై సర్కారు నెట్టేసింది. చంద్రబాబు ప్రోద్బలంతోనే వలంటీర్ల వ్యవస్థ ఆగిపోయిందని.. అందుకే మీకు తిప్పలు వచ్చాయని వైసీపీ నాయకులు ప్రచారం చేశారు. ఇదొక పెద్ద దుమారం రేపింది. ఇదేసమయంలో ప్రతిపక్షాలు కూడా ఎదురు దాడి చేశాయి. ఎన్నికల సంఘం ఆన్‌లైన్‌లో సొమ్ము లు వేయమంటే.. సర్కారు తన ఇష్టాను సారం వ్యవహరించి ఇంత మంది ప్రాణాలు తీసిందని చెప్పుకొచ్చాయి. మొత్తానికి ఏప్రిల్ ముగిసింది. మే నెలకు వచ్చేసరికి వార్డు సచివాలయ వ్యవస్థను పక్కన పెట్టి నేరుగా బ్యాంకుల్లో వేశారు. అయితే.. ఎప్పటి నుంచో ఆయా ఖాతాలు వినియోగంలో లేకపోవడంతో ఫైన్లు.. ఇతరత్రా చార్జీలతో పేదల పింఛను సొమ్మును బ్యాంకులు సగానికి పైగా మినహాయించుకున్నాయి. మరికొందరికి పాన్ కార్డులు లేకపోవడంతో నానా తిప్పలు పడ్డారు. అసలు ఇప్పటికీ.. మే నెల తాలూకు పింఛను సొమ్మును ఎంత మంది తీసుకున్నారో కూడా తెలియదు. ఇక, ఇప్పుడు జూన్ 1 వస్తోంది. మరో నాలుగు రోజుల్లో 60 లక్షల మందికి సామాజిక పింఛన్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పుడు ఏం చేస్తారు? అనేది ప్రశ్న. ఏప్రిల్, మే నెలల్లో పోలింగ్ ఉందన్న ఉద్దేశంతో వలంటీర్లను నిలిపివేశారు. మరి ఇప్పుడు పోలింగ్ అయిపోయింది. కాబట్టి వలంటీర్లను తీసుకువస్తారా? ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని అనుమతి కోరతారా? అనేది కీలక ప్రశ్న. లేకపోతే.. బ్యాంకుల్లోనే మరోసారి వేస్తారా? అనేది కూడా తెలియాల్సి ఉంది. అయితే.. ఇప్పటి వరకు ఈ విషయంపై సర్కారు నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడం గమనార్హం. దీనిని ప్రతిపక్షాలు కార్నర్ చేస్తూ.. సీఎం జగన్ కు మేలు జరగాలనే కుట్రలో చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, సెర్ప్ సీఈఓ మురళీధర్ రెడ్డి పింఛన్ దారులను ఇబ్బంది పెడుతున్నారని.. ఆరోపిస్తుండడం గమనార్హం. మరి దీనిపై సర్కారు నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో చూడాలి.

## పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి)

అరాచకాలకు పాల్పడ్డారని, అలాంటి వ్యక్తిని లెక్కింపు రోజు కౌంటింగ్ కేంద్రానికి వెళ్లేలా అనుమతించడం శ్రేయస్కరం కాదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈవీఎం ల ధ్వంసం చేసిన కేసుకు, ప్రస్తుత కేసులు భిన్నమైనవని చెప్పారు. బెయిలిస్తే ఆయన సాక్షులను బెదిరించడం, సాక్ష్యాధారాలను తారుమారు చేయడం, నేరఘటనలను పునరావృతం చేస్తారని చెప్పారు. పోలీసుల తరఫున పీపీ వై.నాగిరెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఓట్ల లెక్కింపు రోజున పిన్నెల్లి నేరఘటనలను పునరావృతం చేసే అవకాశం ఉందన్నారు. ఎన్నికల రోజు ఈవీఎంను ధ్వంసం చేయడమే కాకుండా మరుసటి రోజు అనుచరులతో ర్యాలీ చేసి, ప్రతిపక్ష నేతలను బెదిరించారని గుర్తుచేశారు. పోలీసులను గాయపరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్నారు. ఇప్పటి వరకు 9 కేసుల్లో పిన్నెల్లి నిందితుడిగా ఉన్నారని, పోలీసుల నిఘాకు అందుబాటులో ఉండకుండా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని చెప్పారు. ఇరువైపుల న్యాయవాదుల వాదనలు ముగిసిన నేపథ్యంలో హైకోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిన్నెల్లి ఊరట కలిగింది.

## 'ఆకలి-రహిత ప్రపంచం' సాధన దిశగా మలబార్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమం




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆకలి రహిత ప్రపంచం సాధన దిశగా మలబార్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు 51,000 పోషకాహార ప్యాకెట్లను పంపిణీ చేయడానికి నిర్ణయించింది. మలబార్ గ్రూప్ ప్రారంభించి, కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమం 'ఆకలి-రహిత ప్రపంచం'. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ నిరుపేదలకు పుష్టికరమైన భోజనాన్ని అందిస్తున్నారు, ఇకపై ఈ కార్యక్రమం మరింత మంది ప్రజలకు మరియు నగరాలకు విస్తరించబడుతుంది. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్-2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ప్రారంభించబడిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కింద ప్రస్తుతం 31,000 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడుతున్నాయి. ఇకపై ఈ సంఖ్యను పెంచుతూ 51,000 పుష్టికరమైన ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడతాయి. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ స్టోర్ లో, మే 28వ తేదీన జరిగిన 'వరల్డ్ హంగర్ డే' కార్యక్రమాన్ని గుంటూరు లో డాక్టర్ రాయపాటి మమత , పెద్ది రమణ రావు ఈ విస్తరణ ప్రణాళికను అధికారికంగా ప్రారంభించారు. స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ ఈ కార్యక్రమానికి అతిథులకు స్వాగతం పలికి, కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం గల్ఫ్ దేశాల్లోని కొన్ని కేంద్రాలతో పాటు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 37 నగరాల్లో అమలు చేయబడుతోంది. ప్రస్తుత విస్తరణలో భాగంగా, ఈ కార్యక్రమం ఇప్పుడు 16 రాష్ట్రాల్లోని 70 నగరాల్లో చేపట్టబడుతుంది. అంతే కాకుండా, ప్రపంచంలోనే అతిపెద్ద స్థాయి బంగారు గనులకు ప్రసిద్ధి చెందిన ఆఫ్రికన్ దేశం జాంబియాలోని పాఠశాల విద్యార్థులకు సైతం ఈ కార్యక్రమం ద్వారా సేవలు అందించాలని మలబార్ గ్రూప్ యోచిస్తోంది. ఈ సందర్భంగా ఎంపి అహ్మద్ మాట్లాడుతూ "మన చుట్టూ చాలా మంది వ్యక్తులు ఆకలితో అలమటిస్తున్నారు, వారు రోజుకు కనీసం కడుపునిండా ఒకసారి భోజనం చేయడానికి ఏంతో కష్టపడుతున్నారు. మన ప్రపంచం నుండి ఆకలిని తరిమివేయడానికి కృషి చేస్తున్న ప్రభుత్వాలు మరియు ఏజెన్సీలకు మద్దతుగా మేము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము" అన్నారు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో అత్యంత గుర్తింపు పొందిన ఎన్.జి.ఓ 'థనల్ - దయా రిహాబిలిటేషన్ ట్రస్ట్' సహాయంతో 'హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రామ్' అమలు చేయబడుతుంది. వివిధ ప్రాంతాల్లో, పరిశుభ్రమైన వాతావరణంలో, ఎంతో నైపుణ్యం కలిగిన చెఫ్‌ల ద్వారా పౌష్టికాహారాన్ని తయారు చేసేందుకు ఆధునిక వంటశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. మలబార్ గ్రూప్ మరియు థనల్ వాలంటీర్లు వీధులు మరియు పట్టణ శివారు ప్రాంతాలలో నిరుపేదలను గుర్తించి, ఆహార ప్యాకెట్లను వారి ఇంటి వద్దకే తీసుకుని వచ్చి అందిస్తారు. సమాజంలో ఆకలికి సంబంధించి సామాజిక మరియు ఆర్థిక కారణాలను అంచనా వేయడానికి మా ఎన్.జి.ఓ వాలంటీర్లు లబ్ధిదారులను సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, మలబార్ గ్రూప్ మరియు థనల్ కలిసి, పేద మరియు అనాథ వృద్ధ మహిళలను గుర్తించి, వారికి ఉచిత ఆహారం, వసతి మరియు ఇతర ఆరోగ్య సంరక్షణను అందించడానికి ఇప్పటికే %-%గ్రాండ్ మా హోమ్' ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. అలాంటి రెండు %-%గ్రాండ్ మా హోమ్'లను బెంగళూరు, హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ, ముంబై, కేరళలోని కొన్ని ఎంపిక చేసిన నగరాల్లో ఇలాంటి 'హోమ్'లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నిర్లక్ష్యానికి గురైన మరియు అనాథ మహిళలకు గౌరవంగా జీవించడానికి ఈ హోమ్స్ అవకాశం కల్పిస్థాయి. వీధి బాలల ప్రాథమిక విద్య కోసం గ్రూప్ మైక్రో లెర్నింగ్ ప్రోగ్రామ్‌ను కూడా ప్రారంభించింది. ఇవి మాత్రమే కాకుండా, మలబార్ గ్రూప్ ఇతర సాంఘిక సంక్షేమం మరియు వైద్య సంరక్షణ మరియు విద్యార్థినులకు విద్య మరియు పేదల ఇళ్ల నిర్మాణానికి పాక్షికంగా మద్దతు అందించడం వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొంటుంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ తో సహా, మలబార్ గ్రూపులోని వివిధ వ్యాపార విభాగాల నుండి వచ్చే లాభాలలో ఐదు శాతాన్ని సామాజిక సేవ మరియు సంక్షేమ కార్యకలాపాల కోసం కేటాయిస్తుంది. ఇటువంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం ఇప్పటికే 246 కోట్ల రూపాయలను మలబార్ గ్రూప్ ఖర్చు చేసింది.

# ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

- పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు
- కేక్ కట్ చేసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు
- దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్
- ఎన్టీఆర్ బాటలో చంద్రబాబు నాయుడు, లోకేష్ తెలుగు ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశంను స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చి చరిత్ర సృష్టించారని అన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో రూ.2లకే కిలో బియ్యం అందించి పేదల కడుపు నింపాడని అన్నారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. తెలుగు ప్రజలు ఉన్నన్ని రోజులు ఎన్టీఆర్ వారి గుండెల్లో నిలిచి పోతారన్నారు. ఎన్టీఆర్ అనంతరం భవిష్యత్తు తరాలకు మేలు చేయాలనే సంకల్పంతో చంద్రబాబు నాయుడు టీడీపీ ఖ్యాతిని, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని, తెలుగువారి ప్రతిభ పాటవాలను ప్రపంచ దేశాలకు వ్యాపింప చేశారని అన్నారు. ఇప్పటికీ ఎన్టీఆర్ బాటలోనే నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ తెలుగు ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు రూరల్ మండల అధ్యక్షులు తోటపార్ధసారథి నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు కూరపాటి మురళి రాజు హైకోర్టు న్యాయవాది కొమ్మారెడ్డి వీరారెడ్డి ఇంకా పలువురు నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహనీయుడు ఎన్.టి.రామారావు

- గుంటూరు పార్లమెంటరీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు
- పాల్గొన్న డాక్టర్ పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో**

'మనిషై పుట్టిన ప్రతి వ్యక్తి సాటి వారికి ఉపయోగపడినప్పుడే ఆ జీవితానికి సార్ధకత అని చాటి చెబుతూ, దివిసీమ ఉప్పెన మొదలు తన ప్రజాసేవను ప్రారంభించిన నందమూరి తారక రామారావు నేటి తరం రాజకీయాలకూ ఆదర్శంగా నిలుస్తారు.' అని డాక్టర్ శ్రీ రత్న పెమ్మసాని అన్నారు. గుంటూరులోని స్థానిక పార్లమెంటరీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారి సతీమణి డాక్టర్ శ్రీ రత్న పెమ్మసాని పాల్గొన్నారు. కార్యక్రమంలో తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 'శ్రీకృష్ణ పాత్ర



ధారిగా నట శిఖరాలను అందుకున్న ఎన్టీఆర్ పోషించిన ఆ పాత్ర నేటికీ ప్రజల గుండెల్లో చిరసా ్థయిగా నిలిచిపోయింది. వందేళ్ళు దాటినా, నేటికీ ఆయన్ను ప్రతీ తెలుగు వ్యక్తి తలుచుకుంటు న్నారంటే నటుడిగా, కథానాయ కుడిగా, రాజకీయ నేతగా, ముఖ్య మంత్రిగా ఆయన అనుసరిం చిన విధివిధానాలు, క్రమశిక్షణ, ఆదర్శ భావాలు వంటి మరెన్నో సద్గుణాలే కారణమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ముందుచూపునకు, ప్రజా సేవకు మచ్చుతునకగా "తెలుగు దేశం" అనే పేరు ప్రత్యక్షంగా కనపడుతుంది. దేశంలో ఎక్కడ, ఏ రీజినల్ రాజకీయ పార్టీ పేరు చూసినా, ఆయా నాయకుల పేర్లకు ప్రతిబింబంగా ఏర్పడ్డవే. అయితే తెలుగుదేశం మాత్రం తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి, ఆత్మాభిమానానికి ప్రతీకగా ఎన్టీఆర్ రూపొందించారు. ఆనాటి నుంచి బీద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఈనాటికీ టిడిపి కృషి చేస్తూనే ఉంది. సమాజంలో పాలన గాడి తప్పిన ప్రతిసారి ఎన్టీఆర్ వంటి అభ్యుదయ భావాలు కలిగిన నాయకులను గుర్తు చేసుకుంటే చాలు, ప్రతి ఒక్కరికి తమ తక్షణ కర్తవ్యం గోచరిస్తుంది. అందుకే ఆయన మహనీయుడు అయ్యారు.' అని ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం కోవెలమూడి నాని(రవీంద్ర బాబు), ఆర్టీసీ మాజీ చైర్మన్ ఈడ్పుగంటి లోకేంద్రనాథ్, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, మానం పద్మశ్రీ, పార్టీ సీనియర్ నాయకులు సుకవాసి శ్రీనివాసరావు తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీనాచౌదరికి వరల్డ్ రికార్డు సర్టిఫికెట్

**తెనాలి, మేజర్ న్యూస్ :**

పట్టణానికి చెందిన కూచిపూడి నర్తకి, వర్ధమాన సినీనటి టీనా చౌదరికి లిటిల్ ఛాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ ను అందుకున్నారు.స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ఈ ప్రతిష్టాత్మక వరల్డ్ రికార్డు సర్టిఫికేట్ ను మంగళవారం టీనాచౌదరికి అందజేశారు. ఈ సందర్బంగా తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ తెనాలికి చెందిన బి.టెక్ విద్యార్థినికి లిటిల్ ఛాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా వరల్డ్ రికార్డు కు ఎంపిక కావడం పట్ల అభినందనలు వ్యక్తం చేశారు. 'మా-ఎపి వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజు మాట్లాడుతూ గతంలో నాటి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ గవర్నర్, ఆంధ్ర ప్రదేశ్, మిజోరాం రాష్ట్ర గవర్నర్లు నుండి తెనాలికి చెందిన టీనా చౌదరి సత్కారాలు అందుకోవడం తెనాలి పట్టణానికే గర్వకారణమన్నారు. మా. ఎపి'లో సభ్యురాలైన టీనా చౌదరి అంచెలంచలుగా అవకాశాలను అందిపుచ్చుకుని మరింతగా ఎదగాలని ఆయన అన్నారు. టీనా మాట్లాడుతో తన ఎదుగుదలకు కృషి చేసిన అందరికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీనా చౌదరి తండ్రి మన్నె



సత్యన్నారాయణ, తల్లి మన్నె శివకుమారి, సహాయ దర్శకులు ఇంటూరి.విజయబా స్కర్, వెంకిరావణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రుల ఆత్మగౌరవం ప్రతీక ఎన్టీఆర్
తెలుగువాడి ఖ్యాతి దశదిశల చాటిన నిలువెత్తు రూపం
రాజకీయ చైతన్యం రగిలించిన యోధుడు
తరతరాలు చెరగని ముద్ర వేసిన మహనీయుడు
అన్నకు సరైన నిర్వచనం చెప్పిన తారక రాముడు
పార్టీలకతీతంగా నేడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు
అందరి వాడు ... ఎన్టీవోడు . .

నటనతో మైమరిపించి జనరంజిక ప్రజా పాలనతో అన్ని వర్గాలను మెప్పించి ఆత్మగౌరవ నినాదంతో తెలుగువారి ఖ్యాతి విశ్వవ్యాప్తం చేసి తెలుగు వారందరి గుండెల్లో ఎప్పటికీ జరగని ముద్ర వేసిన మహనీయుడు ఎన్టీఆర్ ఉమ్మడి కృష్ణాజిల్లాలో జన్మించి నాటి నేటి రేపటి తరం నటులకు రాజకీయ నేతలకు దిశా నిర్దేశం చేసి సామాజిక సేవ స్ఫూర్తితో అందరికీ సేవ మార్గం చూపి అన్నింట తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న విశ్వా విశ్వత నట సౌరభౌముడు ఎన్టీఆర్. అందరిలో ఆత్మగౌరవం నినాదంతో రాజకీయ చైతన్య రగిలించి ఆంధ్రుల ఆరాధ్య దైవంగా ఖ్యాతిని పొంది రాజకీయాలకు అతీతంగా అందరివాడిగా ప్రత్యేక త సంపాదించుకున్న ఒకే ఒక్కడు ఆత్మగౌరవానికి పర్యాయపదంగా నిలిచిన నందమూరి తారక రాముడు శతజయంతి నేడు జిల్లా వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు ఎన్టీఆర్ పై తనకున్న అభిమానంతో ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ పేరును జిల్లాకు పెట్టిన సీఎం జగన్ మోహన్ రెడ్డి జిల్లా వాసుల మనసు చురగొన్నారు.

# తెలుగు తేజం అన్న ఎన్టీఆర్: భాష్యం ప్రవీణ్







పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ఉద్యోగాన్ని వదులుకొని తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టిన ఎన్టీఆర్ ది ఒక సువర్ణ అధ్యాయం ఏ పాత్ర పోషించిన ఆ పాత్రకే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారు పౌరాణికాలైన జానపదాలైన సాంఘికమైన చరిత్ర కాలైన తన నటనతో వ్యక్తి కట్టించారు నవరసాలను నవభరితంగా రసవతంగా వెండితెరపై అభినయించి ప్రేక్షకులను అబ్బురపరిచిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని



భాష్యం ప్రవీణ్ అన్నారు. పేదలకు కిలో రెండు రూపాయల చొప్పున కుటుంబానికి 25 కేజీల బియ్యం పథకం దేశంలోనే మొట్టమొదటిసారిగా బలహీన వర్గాలకు పక్కా గృహాల నిర్మాణం పేద ప్రజలకు సగం దొరికే జనతా వస్త్రాలు మహిళలకు తండ్రి ఆస్తిలో పురుషులతోపాటు సమానహక్కు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆసంఖ్యంగా వెలసిన కార్పొరేషన్ల సంఖ్య కుదింపు తిరుపతిలో మహిళలకు పద్మావతి మహిళా యూనివర్సిటీ ఏర్పాటు విజయవాడలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటు హైదరాబాదులో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు విజయవాడలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విద్యాసంస్థల్లో కెపిటేషన్ ఫీజు రద్దు అవినీతి నిరోధక శాఖ పటిష్టం లోకాయుక్త ఉపలోకాయుక్త ఏర్పాటు తెలుగు అధికార భాషగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు ఉర్దూ కు 13 జిల్లాల్లో రెండో అధికార భాషగా గుర్తింపు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల స్థాపన తెలుగు పథకం ప్రారంభం ప్రభుత్వ వైద్యశాల ప్రైవేట్ ప్రాక్టీస్ నిషేధం మైనార్టీ సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు స్థానిక సంస్థల పదవులలో బీసీలకు 20 శాతం మహిళలకు తొమ్మిది శాతం రిజర్వేషన్లు విద్యాసంస్థల అడ్మిషన్లు బీసీ ఎస్సీ ఎస్టీ మహిళలకు రిజర్వేషన్లు పెద్ద పంచాయతీల యువజన చిన్న పంచాయతీలు ఏర్పాటు మున సబ్బు, కరణం పటేల్ పట్వారిలా వ్యవస్థ రద్దు రైతులకు ప్రయోజనం చేకూర్చే ఏకంగా ఏర్పాటు బ్యాంకుల్లో రైతులు రుణాలు మాఫీ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని ఆయన అన్నారు ఎన్టీఆర్ నేడు నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అన్న ఎన్టీఆర్కు తెలుగు తమ్ముళ్లు ఘన నివాళులర్పించి కేక్ కటింగ్ లతో ఆనందంగా ఆయనను స్మరించుకున్నారని ఆయన తెలిపారు.

# మధ్యాహ్నం భోజనం పథకం పై అవగాహన కార్యక్రమం






పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆదేశానుసారం, పెదకూరపాడు మండల పరిధిలోగల ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల నందు పనిచేయుచున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు( సీసీహెచ్ )లకు మండల విద్యాశాఖ కార్యాలయం నందు పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారులు వై ప్రసాదరావు, టి.సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం ట్రైనింగ్ మరియు వంటల పోటీలు నిర్వహించడం జరిగినది. ట్రైనింగ్ లో భాగంగా, పాఠశాల విద్యార్థికి దినసరి ఆహారం నందు ఖచ్చితం గా అందించవలసిన పోషకాలు అనగా కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, ఫాట్స్, విటమిన్స్ మరియు మినరల్స్ య్కొక్క వివరణ మరియు వాటి ఆవశ్యకత,పోషకాలు సరిపడా మోతాదులో అందకపోతే విద్యార్థులకు ఎదురయ్యే అనారోగ్య సమస్యలు, వంట చేసేటప్పుడు సదరు పోషకాలు కోల్పోకుండా తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు, గోరుముద్ద పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న మెనూ ద్వారా విద్యార్థులకు అవసరమగు పోషకాలు ప్రతీ రోజు ఎలా అందించ బడుతున్నాయి అనే వివరములను ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియ పరచడం జరిగినది. వంటలను రుచికరంగా చేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో స్టేట్ లెవెల్ లో ట్రైనింగ్ పొందిన రిసోర్స్ పర్సన్ శ కె.జయలక్ష్మి (యమ్ డి యమ్ ఏజెన్సీ జెడ్పిహెచ్ఎస్ అబ్బురు మధ్యాహ్నభోజనం పథకానికి సంబంధించిన కొన్ని ముఖ్య సూచనలు సలహాలు చేయడం జరిగింది. తదుపరి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మండల విద్యాశాఖ కార్యాలయం నందు వంట పోటీలు నిర్వహించడం జరిగింది . మధ్యాహ్న భోజన నిర్వాహకులు తయారుచేసిన రోజు వారి మధ్యాహ్నం భోజనం మెనూ రుచి చూసి, విజేతలకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు 52 మంది సి సి హెచ్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## పట్టణ పరిధిలో పోలీస్ కవాతు

పల్నాడు క్రైమ్, మేజర్‌న్యూస్

పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పట్టణ గ్రామీణ సిఐలు పోలీస్ కవాతు చేశారు. ఈ పోలీస్ కవాతును పల్నాడు బస్టాండ్ నుండి మల్లమ్మ సెంటర్ వరకు నిర్వహించారు



# ఘనంగా ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు

వినుకొండ, మేజర్‌న్యూస్

గుమ్మడి కళాపీఠం వారి ఆధ్వర్యంలో స్థానిక వెల్లటూరు రోడ్డు లోని గుమ్మడి వృద్ధాశ్రమంలో కీర్తిశేషులు నంద మూరి తారక రామా రావు 101వ జయంతి వేడుకలను నియోజ కవర్గంలోని కళాకారుల మధ్య మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి పట్టణంలోని ప్రముఖ న్యాయవాది నల్లబోతుల రామ కోటేశ్వరరావు, గంగినేని రాఘవ ముఖ్యఅతిదులుగా హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆశ్రమం లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 20 మంది కళాకారుల సేవలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రామకోటేశ్వరరావు, రాఘవ మా ట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ముడని, చారిత్రక పురుషుడు అని కొనియాడారు. మానవసేవ మానవసేవగా భావించి గుమ్మడి వెంకటేశ్వరరావు వృద్ధులకు చేస్తున్న సేవలు నియోజకవర్గంలోని ప్రజల మన్ననలు పొందుతున్నాయని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కవి కరిముల్లా, నేషనల్ అవార్డు గ్రహీత నాదస్వర కళాకారులు పేర్ల పాడు సాయి, దేవం పల్లి నాగేశ్వరరావు, ముక్యాని రామయ్య, పల్నాటి యుద్ధం ఫేమ్ తిరువాయిపాటి నరసింహారావు, బిఎస్ఎ న్ఎల్ రామకృష్ణ, చింతల చెరువు రఘు, బాబురావు, రోశయ్య, ఆర్టీసీ డ్రైవర్ రాజేష్, సినీ సర్కార్ పాల్గొన్నారు.





**తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు...**

శావల్యాపురం మేజర్ న్యూస్: విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తిరుగులేని ప్రజా నాయకుడు నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు మండల నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నిండుగా ప్రకాశించిన తెలుగు వెలుగు అన్న నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు సినిమా రంగంలో నూ, రాజకీయరంగంలోనూ తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఆయన ఘనత చిరస్మరణీయమన్నారు. రాజకీయపరంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలేరమ్మతల్లి తిరుణాల



నూజెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని చింతలచెరువు గ్రామంలో నరసాయపాలెం పోలేరమ్మ తల్లి తిరునాళ్ల మంగళవారం భక్తులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా భక్తులు అమ్మవారికి పొంగళ్లు పొంగించిన నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు మక్కెన మల్లికార్జునరావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు. తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ రావు, అయినవోలు ఎస్సై లక్ష్మీనారాయణ రెడ్డి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శాంతిభద్రలపై సమీక్ష సమావేశం



పల్నాడు క్రైమ్, మేజర్‌న్యూస్

నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని ఎస్. ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల కౌంటింగ్ సన్నద్దత, శాంతి భద్రతల నిర్వహణపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రధాని ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, జిల్లా ఎన్నికల అధికారి కేష్ బి లాత్కర్, ఎస్పీ మల్లికా కార్గ్, తదితరులు పాల్గొన్నారు.

## తరతరాలకు చెరగని జ్ఞాపకం ఎన్టీఆర్: జీవీ ఆంజనేయులు

వినుకొండ, మేజర్‌న్యూస్

తరతరాలకు చెరగని జ్ఞాపకం చెదరని స్ఫూర్తి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. 6 దశాబ్దాల వెండితెర నటప్రస్థానంలో ఎదురులేని రారాజు, సంచలన విజయాలు, సంక్షేమ పథకాలతో రాజకీయాల్లో నవశకానికి నాంది పలికిన ఆ యుగపురుషుడు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదన్నారాయన. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వజయంతి సందర్భంగా హైదరాబాదులోని తమ నివాసంలో మంగళవారం ఆయన చిత్రపటానికి తన సతీమణి లీలావతి తో కలిసి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా జీవీ మాట్టడుతూ ఎన్టీఆర్ అన్న పేరు వింటేనే ఈతరానికి కూడా తెలియని భావోద్వేగం ఉప్పొంగుతుందన్నారు. తన 37 ఏళ్ళ సినీ జీవితంలో ఎన్టీఆర్ అనితర సాధ్యమైన ఎన్నో రికార్డులతో వెండితెర ఇలవేలుపుగా పూజలు అందుకున్నారని, విశ్వ విఖ్యాత నటసార్వభౌమునిగా అభిమానుల గుండెల్లో నిలిచిపోయారని కీర్తించారు. అలాంటి పరి స్థితుల నుంచి తనను అభిమానించి, ఆదరించి ప్రజలకు సేవచేసి రుణం తీర్చుకోవడానికి ఎన్టీఆ ర్ రాజకీయాల్లో వచ్చారని, తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడని, తెలుగువారి ఆత్మగౌరవ పతాకను ఘనంగా ఎగరేసి కొత్త చరిత్రను లిఖించారన్నారు. యావత్ భారత దేశ చరిత్రలో



అనితర సాధ్యుడని, పేదలు భేదలంతా గుండెల్లో గుడి కట్టి పూజిస్తున్న ఆరాధ్యుడని, రాజకీయాలపై అన్నివర్గాలను చైతన్యం పరచి, బడుగు, బలహీన వర్గాల కు అధికారం, అవకాశాలు అందేలా చట్టాలను తెచ్చారు. మహిళలకు పురు షులతో సమాన హక్కులు ఉండేలాగా చట్టం చేశారు. పేదలకు సంక్షేమంతోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.

## ప్రజానాట్యమండలి కళాకారుడు అప్పారావు మృత దేహానికి నివాళి

పెదకూరపాడు, మేజర్‌న్యూస్



ప్రజానాట్యమండలి కళాకారుడు అప్పారావు మృతి మండల పరిధిలోని పరస గ్రామానికి చెందిన ఆం ధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారుడు మున గోటి అప్పారావు అనారోగ్యముతో మంగళవారం మృతి చెందాడు విషయం తెలిసిన పెదకూరపాడు నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు ఎర్ర మాసు కృష్ణారావు వెంకటేశ్వరరావు ఆంజనేయులు కోటేశ్వరరావు శ్రీహరి రాంబాబు అప్పారావు భౌతిక అని సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ అప్పారావు కళాకారుని కుటుంబంలో జన్మించి కలపట్ల ఆసక్తితో చిన్ననాటి నుండి సాంఘిక నాటకాలు అలాగని శ్రీ విరాట్ పోతుల వీరబ్రహ్మేంద్రస్వామి నాటకములు సిద్దయ్యగా పలు జిల్లాలలో పేరు ప్రఖ్యాతిగాంచిన నటుడిగా అనేక సత్కారాలు అందుకున్న వ్యక్తి అప్పారావు అని అన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యక్రమాల్లో పాల్గొనేవారిని అప్పారావు మృతికి ప్రజానాట్యమండలికి కళా రంగానికి తీరని లోటని



శ్రీనివాసరావు అన్నారు నివాళులర్పించిన వారిలో ఆధ్యాత్మిక గురువులు గుత్తికొండ కవీశ్వరానంద స్వామి సర్పంచి సరిపడి అమరయ్య గంగాధర్ వెంకట శివ చిరంజీవి శ్రీనివాసరావు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## జూన్ 4న గొడవలు జరగకుండా పోలీసు భద్రత పెంచాలి: అట్లూరి




నరసరావుపేట, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో గత ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదయింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఉదయం 6 గంటల నుండి ఓటర్లు ఓటు వేసేందుకు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అట్లూరు విజయ్ కుమార్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 2019లో 79.6 % పోలింగ్ నమోదైతే 2024లో 81.86% పోలింగ్ నమోదు అయిం దన్నారు. పెరిగిన ఓటింగ్ శాతం వైసీపీ దేనని కాదని వారు మాట్లాడారు. రెండో సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, యాక్ట్ ఎమ్మెల్యేగా గోపిరెడ్డి శ్రీనివా సరెడ్డి గెలుపు ఖాయమని వివరించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలకు జనం మొగ్గు చూపారని ఎస్టి ఎస్సీ బీసీ మైనార్టీలు ఇబ్బందులు ఎదుర్కొంటూ వాళ్ల ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. టిడిపి బిజెపి జనసేన కుట్టపూరిత రాజకీయం చేస్తుందని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సత్తెనపల్లి ఎమ్మెల్యే అంబటి రాంబాబు నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పై అల్లర్లు చేస్తుందని ఇది పద్ధతి కాదని అన్నారు. గతంలో టిడిపి హయాంలో స్వర్గీయ కోడల శివ ప్రసాద్ రావు బాంబులు, వేట కొడవళ్ళ పక్రియ సాగించారని అదే పద్ధతిలో గొడవలు అల్లర్లు చేస్తున్నారని తెలిపారు. జూన్ 4న జరిగే ఎన్నికల ఫలితాల్లో ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండా ఉండేందుకు పోలీసు వ్యవ స్థను పెంచి అల్లరి మూకల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని వివరించారు ఈ కార్యక్రమంలో తలారి నాని జై రావు అట్లూరు విజయ్ వీరస్వామి పాల్గొన్నారు.

## పోలీసుల అధ్వర్యంలో మాక్ డ్రీల్ కార్యక్రమం




వినుకొండ, మేజర్‌న్యూస్
పట్టణ కూడాలిలో పోలిసులు మాక్ డ్రీల్ కార్యక్రమం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు అలజడలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ పోలిసులు మాక్ డ్రీల్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొందరు పోలీసులు కార్యకర్తల రూపంలో రాళ్లు రువ్వుతున్నట్లు,దానిని పోలీసులు నివారణ కోసం ముందుగా లాఠీఛార్జి చేసి అపటం,పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో తర్వాత ఫైరింగ్ చేస్తున్నట్టు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ రాజు పాల్గొని మాట్లాడుతూ ఏవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సాంబశివరావు,పట్టణ ఎస్సైలు, సిబ్బంది,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఈపూరు, మేజర్‌న్యూస్
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నంద మూరి తారక రామారావు 101వ జయంతి ఉత్సవాలను పార్టీ శ్రేణు లు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బోడెసెంబునివారి పాలెం, కొండ్రముట్ల,కొచ్చర్ల, అంగలూరు,ఉప్పరపాలెం, ఈపూరు ముప్పాళ్ళ, తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ అభిమానులు, టిడిపి నాయకులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలత ఎన్టీఆర్ చిత్రప టానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం నాయ కులు మాట్లాడుతూ తెలుగువారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన ఘనుడు మన ఎన్టీఆర్ అని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించి అభివృద్ధికి పాల్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకల ను విజయపురి సౌత్ లో టీడీపీ,జనసేన నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా నాయకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నేరేటి వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ మహెూన్నత వ్యక్తి అని పేదల కోసం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, మత్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు, ఆడెపు కోటయ్య,తోటకూర పరమేశ్వరరావు, డాక్టర్. బసివిరెడ్డి, జనసేన అధ్యక్షుడు రాహుల్,గుమ్మా వెంకటేశ్వర్లు, కట్టారాజు,పవన్, మస్తాన్,అప్పలరాజు,నూకరాజు, చంద్రశేఖర్, రాంచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





వినుకొండ, మేజర్‌న్యూస్
పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షు డు పఠాన్ ఆయూబ్‌ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి,తెలుగుదేశం జెండా ఎగుర వేశారు.ఈ సందర్భంగా మక్కెన మాట్లాడు తూ ఎన్టీఆర్ సినీ నటుడిగా తెలుగురాష్ట్రాలతో దేశ మంతా ఆరాధ్యదైవంగా నిలిచారన్నారు. శ్రీకృష్ణుడు, శ్రీరాముడు లాంటి ఎన్నో వైవిధ్యమైనపాత్రలు అలవోకగా పోషించారన్నారు.ఈరోజుకీ రాముడు, కృష్ణుడిని చూడాలన్నా ఎన్టీఆరే గుర్తుకు వచ్చేంత ముద్ర వేసిన మహానుభావుడని కొనియాడారు. సిని మాల్లో రాణిస్తూనే పేదల కష్టాల్లో పాలుపం చుకున్నారని,కరవు కాటకాలు,తుపాన్లు వచ్చినప్పుడు గానీ తనవంతు కర్తవ్యంగా జోలె పట్టి విరాళాలు సేకరించిన మంచిమనిషి ఎన్టీఆర్ అని కితాబి చ్చారు.అప్పట్లో రాష్ట్రంలోని పరిస్థితులు చూసి పేదలను ఆదుకోవాలనే సంకల్పంతోనే ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని,1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు.ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఈరోజుకీ గర్వంగా చెప్పుకుంటున్నారంటే ఆయన పేదల గురించి ఎంతగా ఆలోచించేవారో అర్థం చేసుకోవచ్చన్నారు.అందుకే సంక్షేమం విషయంలో తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులంతా ఎన్టీఆర్ బాటలోనే ప్రయాణం చేస్తున్నారని గర్వంగా చెప్పగలమన్నారు.ఎన్టీఆర్ కలలను కొత్తగా ఏర్పడబోతున్న తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు పరిపూర్ణంగా నెరవేరుస్తారని ఈ సందర్భంగా ఆయన హామీనిచ్చారు.పేదలకు పింఛన్లు,గృహనిర్మాణం,దివ్యాంగులకు పెంచిన పింఛన్లు నెరవేరాలంటే తప్పనిసరిగా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని,ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.జూన్ నాలుగు తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం,ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయులు గెలుపు కూడా ఖాయమైందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు న్యాయవాదులు నలబోలు రాంకో టేశ్వరరావు,పొట్లూరి సైదారావు,నక్క వీరారెడ్డి, సౌదగర్ జానీ భాష,ముత్తినేని ఏడుకొండలు,మద్దుల వెంకటేశ్వర్ రెడ్డి,పువ్వాడ కృష్ణ, గుంజి Germany రాజు,రియల్ ఎస్టేట్ జానీ,వజ్రాల కృష్ణారెడ్డి,బత్తుల బాలరాజు,పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ ల ముఠా అరెస్ట్



పల్నాడు క్రైమ్, మేజర్‌న్యూస్
గత కొద్ది నెలలుగా మోటార్ సైకిల్ దొంగ తనాలకు పాల్పడుచున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు (64) మోటార్ సైకిల్లు స్వాధీనము గత కొద్ది రోజులనుండి నల్లగొండ, తిప్పర్తి, మిర్యాలగూడ, సూర్యాపేట భువనగిరి, నార్కెట్ పల్లి మరియు ఆంధ్ర ప్రదేశ్ లోని పిడుగురాళ్ల, దాచేపల్లి, చిలకలూరిపేట, యెడ్ల పాడు, మంగళగిరి, గుంటూరు ప్రాంతాల్లో బుల్లెట్ మరియు పల్సర్ మోటార్ సైకిళ్ళు ధోంగతనాలకు పాల్పడుచూ పోలీసులకు సవాలు గా మారిన (05) గురు సభ్యులు గల అంతర్రాష్ట్ర ధోంగల ముఠాను నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ మరియు వారి సిబ్బంధి అరెస్టు చేసి వారి వద్ధ నుండి సుమారు (20) బుల్లెట్ మోటార్ సైకిళ్ళు మరియు (44) మోటార్ సైకిళ్ళు స్వాధీనము చేసుకున్నారు. నేరస్థుల వివరాలు. తుపాకుల వెంకటేష్ చిలకలూరిపేట గువ్వల శబరీష్ కనిగిరి,గుంజి అంకమ్మ రావు కావూరు, మెట్టుపల్లి శ్రీకాంత్ పిడుగురాళ్ల, ఆవుల వేణు కావూరు గత కొద్ది రోజులుగా నల్లగొండ పట్టణము మరియు చుట్టు ప్రక్కల మండలాల్లో వరుసగా బుల్లెట్ మోటార్ సైకిళ్ళు మరియు పల్సర్ మోటార్ సైకిళ్ళు చోరీలకు గురికావడము గమనించి ఇట్టి విషయం లో జిల్లా ఎస్పి ఆధేశాలతో నల్లగొండ డి.ఎస్.పి. కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో నల్లగొండ టూ టౌన్ యస్.ఐ.రావుల నాగరాజు తన సిబ్బంధి హెడ్ కానిస్టేబుల్ విష్ణు, కానిస్టేబుల్ బాలకోటి తో యుక్తంగా మోటార్ సైకిళ్ళు ధోంగతనాలకు పాల్పడుతున్న నేరస్థులను సాంకేతిక పరిజ్ఞానం మరియు సరైన సమాచారం తో నిన్నటి రోజున అనగా తేధి 24-05-2024 సాయంత్రము 4 గంటల సమయములో పానగల్ బైపాస్ వద్ద వాహనం తనిఖీలు చేస్తుండగా నేరస్తులను పట్టుబడి చేసి వారి వద్ధ నుండి పైన తెల్పిన (55) మోటార్ సైకిళ్ళు స్వాధీనము చేసుకోవడము జరిగినధి. ఇట్టి మోటార్ సైకిల్ ధోంగతనాల కేసులను ఛేదించడములో చాక చక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బంధిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## తెలుగు ప్రజల గుండె చప్పుడు స్వర్గీయ ఎన్టీఆర్

గుంటూరు రూరల్, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజల గుండె చప్పుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తాడిశెట్టి మురళి మోహన్ కొనియాడారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తరతరాలుగా గుర్తుండిపోయే మహెూన్నత వ్యక్తిత్వం ఆయన సొంతమని కీర్తించారు. మంగళవారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా పట్టాభిపురం లోని తాడిశెట్టి కార్యాలయంలో వందలాది మంది టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తల సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిశెట్టి మురళి మోహన్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళని తలచి సంక్షేమ రాజ్యం సృష్టించి సమ సమాజ నిర్మాతగా కోట్లాది మంది ప్రజల గుండెల్లో చరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నేతృత్వంలో మరి కొద్దీ రోజుల్లో టీడీపీ కూటమి అధికారంలోకి వస్తుందని మురళి మోహన్ స్పష్టం చేశారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటిన ధీరుడు ఎన్టీఆర్ అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో రారాజుగా ఎన్టీఆర్ ఎదిగిన తీరు ఏంతో మందికి స్ఫూర్తి అని మురళి తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో 52 వార్డ్ కార్పొరేటర్ మల్లిబోయిన శ్రీవల్లి, కార్పొరేటర్ స్మిత పద్మజ, మాజి కార్పొరేటర్ అడపా కాశీ విశ్వనాథం, సంబరసు వాసు, మిన్నకూరి శంకర్, మాజి సర్పంచ్ తాళ్ళ బుజ్జి, తోట రమేష్, షేక్ ఖజావలి, బోనబోయిన వాసు, నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు బీసీజీ టీకా వేయించాలి

**- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అన్నపూర్ణ**



తెనాలి,మేజర్‌న్యూస్: వయోజనులందరికి బీసీజి టీకా వేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ పేర్కొన్నారు.స్థానిక డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యలయంలో మంగళవారం మెడికల్ అధికారులు, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి అర్హులైన ప్రతి ఒక్కరికి బీసీజీ టీకా వేయాలని తెలిపారు.తెనాలి టీబీ యూనిట్ మెడికల్ అధికారి రాధిక మాట్లాడుతూ ప్రతి గురువారం బీసీజీ టీకా డే అని,అర్హులైన ప్రతి ఒక్కరు సచివాలయంలో నమోదు చేసుకోవాలని చెప్పారు.కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎమ్స్,సూపర్ వైజర్స్,స్టాఫ్,టీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# పటిష్ట భద్రతా ఏర్పాట్లు నడుమ ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా**



పల్నాడు క్రైమ్ మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లాలోని పార్లమెంటుతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపునకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కేశ్ బి లత్కర్, ఎస్ పి మల్లిక గార్గ్ తదితరులతో కలసి సమీక్షా సమావేశం అనంతరం జెఎన్‌టీయు కాకాని లోని కౌంటింగ్ కేంద్రం, కౌంటింగ్ ప్రక్రియ చేపట్టేందుకు ఇప్పటికే చేసిన, చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద చేసిన మూడంచెల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత సమీక్షా సమావేశంలో ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రంలో అంతర్గత మూవ్ మెంట్ ను నియంత్రించాలని, సి.సి. కెమరాలకు సంబంధించి సెంట్రలైజేడ కంట్రోల్ రూమును ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ జరిగేటప్పుడు ఎ మైనా అవాచనీయ సంఘటనలు కౌంటింగ్ సెంటర్లో, సెంటర్ బయట జరిగినట్లయితే సంబదిత రిటర్నింగ్ అధికారి వెంటనే స్పందించాలని తెలిపారు. కీలకమైన కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పలు సూచనలు చేశారు. అధికారులు, సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు తదితరులకు చేయాల్సిన ఏర్పాట్లతో పాటు అత్యంత కీలకమైన భద్రతా ఏర్పాట్లపై మార్గనిర్దేశనం చేశారు. రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు, జాప్యం లేకుండా ఫలితాల వెల్లడికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.పోలింగ్ రోజున ఈ.వి.యం లు ధ్వంసం చేసిన కేసులలో ఉన్న వారిని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ తర్వాత రోజున హింసాత్మక ఘటనలలో పాల్గొన వారిని కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించవద్దన్నారు రాష్ట్రానికి 20 కంపెనీల కేంద్ర బలగాలు వకేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తం పికెటింగ్ చేపట్టామన్నారు. డి.జి.పి శ్రీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ జూన్–3,4 మరియు 5 వ తేదీలలో మద్యం అమ్మకాలు నిషేదించాలని తెలిపారు. అగ్నిమాపక పరికాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాలను వస్తున్న వార్తలను పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని హెూటల్స్ మరియు లాడ్జిలలో ముమ్మర తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు. ప్రతి నియోజిక వర్గానికి ఒక పోలీస్ అధికారిని నియమించడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బందికి అదనముగా బాడీ కమేరాలను అమర్చే విధంగా చర్యలు చేపట్టమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీకేష్ బి లాత్కర్ పి.పి.టి ప్రజంటేషన్ అనంతరం మాట్లాడుతూ ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించేందుకు చేపట్టిన చర్యలను వివరించారు. 700 మందికి పైగా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తదితరులతో పాటు ఇతర సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియ అనుబంధ విధుల్లో పాల్గొన నున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా మధ్య ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి గందర గోళానికి తావు లేకుండా సరైన విధంగా బ్యారికేడింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు, వాహనాల పార్కింగ్, మీడియా కేంద్రం ఏర్పాటు, రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడి ప్రణాళిక, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు అవసరమైన ఏర్పాట్లు, మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు తదితర అంశాలను వివరించారు. అధికారులు, సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు తదితరులకు అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల్లోని ఓట్లను లెక్కించే ప్రక్రియలో భాగస్వాములుకానున్న కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తదితరులకు నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజికవర్గానికి సంబందించి పోస్టల బ్యాలెట్ లెక్కింపుపై రిజర్వ్ తో కలిపి 145 మంది సిబ్బందిని, అసెంబ్లీ నియోజిక వర్గానికి సంబంధించి రిజర్వ్ తో కలిపి 131 మంది సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగినదని వార్కి ఈనెల 29వ తేదిన శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వివరించారు. పార్లమెంట్ నియోజిక వర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు 18 టేబుల్ లు, అసెంబ్లీ నియోజికవర్గానికి 15 హాల్స్ లో ఈ.వి.యం కౌంటింగ్కి 14 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి 2 టేబుల్స్, మాచెర్ల, సత్తెనపల్లికి నియోజికవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కై 3 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 క్యూ ఆర్ కోడ్ స్కానర్లు ఈ.టి.పి.బి.యస్. కౌంటింగ్ కొరకు అందుబాటులో ఉన్నామన్నారు. 27 మంది సి.ఆర్.పి.యఫ్, డి.ఎ.ఆర్ సిబ్బంది –23 మంది, స్టేట్ సివిల్ పోలీస్ –34 మంది ఉన్నారని, మొత్తం 155 సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు కానీ లేదా వారి తరుపున ప్రతినిధులు కానీ రోజుకు 3 సార్లు స్ట్రాంగ్ రూంలను ఫిజికల్ గా పరిశీలించుకునేందుకు అవకాశం కల్పించటం జరిగిందని తెలిపారు. దీనికోసం ఒక అధికారిని నియమించటం జరిగింది అన్నారు. కౌంటింగ్ రోజు , ఆ తరువాత ఎంతవరకు అవసరమో అంతవరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పి.పి.టి ప్రజంటేషన్ అనంతరం యస్.పి. మల్లికా కార్గ్ మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రత, బందోబస్తుకు చేసిన ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఇప్పటివరకు 1196 మందిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 7 ఈ.వి.యం డ్యామేజ్ కేసులలో 59 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అదేవిధముగా పోలింగ్ ముందు రోజు 33 కేసులలో 143 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని, పోలింగ్ రోజున 106 కేసులలో 883 మందిని అరెస్ట్ చేయగా పోలింగ్ తరువాతి రోజున 24 కేసులలో 203 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అవాచనీయ సంఘటనలు జరుగుకుండా ప్రతిరోజూ మానిటరింగ్ చేయడం తోపాటు ప్రజలలో హింసాత్మక ఘటనలు జరుగకుండా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాట్లు వివరించారు. ఈ కార్యక్రమములో డి.ఐ.జి. గోపినాద్ జెట్టి, ఐ.జి.లు సర్వశ్రేష్ఠ త్రిపాఠి, శ్రీకాంత్ , జాయింట్ కలెక్టర్ .ఎ.శ్యాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాకు వచ్చిన డీజీపి



పల్నాడు క్రైమ్ మేజర్‌న్యూస్: మంగళవారం ఉదయం పల్నాడు జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, డిజిపి హరీష్ కుమార్ గుప్తాలను జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి కేశ్ బి లత్కర్, జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ,జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్

పల్నాడు క్రైమ్ మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు ఆంధ్రప్రదేశ్ సిద్ధమవుతోంది. పోలింగ్ రోజున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో హింస చెలరేగిన నేపథ్యంలో లెక్కింపు సందర్భంగా పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలు, నియోజకవర్గాల్లో అదనపు బలగాలను మోహరిస్తున్నట్టు తెలిపారు. స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేసినట్టు తెలిపారు. కౌంటింగ్ రోజున డ్రైడే అమలు చేస్తున్నామని, రాష్ట్రానికి మరో 20 కంపెనీల బలగాలను ప్రత్యేకంగా కేటాయించారని వివరించారు. పోలింగ్ తర్వాత పల్నాడు జిల్లాలో రేకెత్తిన అల్లర్లను అదుపులోకి తెచ్చినట్టు పేర్కొన్నారు.

# ఏపీలో అరుదైన వ్యాధి..

**పల్నాడు జిల్లాలో గుర్తింపు.. అసలేంటీ ఈ వ్యాధి?**



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఏపీలోని పల్నాడు జిల్లా వాసులకు ఇప్పుడు కొత్త భయం పట్టుకుంది. ఉత్తరాది రాష్ట్రం పంజాబ్‌లో మాత్రమే కనిపించే అరుదైన్ వ్యాధి ఇప్పుడు పల్నాడు జిల్లాలోనూ కనిపించింది. పంజాబ్‌లో మాత్రమే కనిపించే సికిల్ హిమోగ్లోబిన్ డి–పంజాబ్ అనే అరుదైన వ్యాధిని పల్నాడుకు చెందిన ఇద్దరు చిన్నారుల్లో గుర్తించినట్లు గుంటూరు జీజీహెచ్ వైద్యులు ప్రకటించారు. దీంతో ఆ ప్రాంత ప్రజల్లో ఆందోళన చెందుతున్నారు. ఓ అరుదైన వ్యాధి ఏపీలో కనిపించడం ఇప్పుడు కలకలం రేపుతోంది. ఎక్కడో ఉత్తరాది రాష్ట్రం పంజాబ్‌లో అరుదుగా కనిపించే వ్యాధి.. ఇప్పుడు పల్నాడు జిల్లాలో బయటపడటం ఆ ప్రాంతవాసులను భయపెడుతోంది. మనదేశంలో పంజాబ్ రాష్ట్రంలో మాత్రమే అప్పుడప్పుడూ కనిపించే సికిల్ హిమోగ్లోబిన్ డి– పంజాబ్ అనే వ్యాధి ఇప్పుడు పల్నాడు జిల్లాలో వెలుగుచూసింది. పల్నాడు జిల్లాకు చెందిన ఇద్దరు చిన్నారులలో ఈ అరుదైన వ్యాధిని గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు శివారు ప్రాంతమైన శ్రీరాంపురం తండాకు చెందిన ఇద్దరు పిల్లల్లో సికిల్ హిమోగ్లోబిన్ డి–పంజాబ్ అనే వ్యాధిని గుర్తించినట్లు గుంటూరు సర్వజనాసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించిన జీజీహెచ్ వైద్యులు.. ఈవ్యాధి గురించి వివరాలు వెల్లడించారు. శ్రీరాంపురం తండాకు చెందిన ఇద్దరు చిన్నారులు రక్తహీనతతో బాధపడుతూ ఇటీవల ఆస్పత్రికి వచ్చారని, పెథాలజీ విభాగం డాక్టర్లు బ్లడ్ టెస్ట్ చేసినప్పుడు ఈ విషయం బయటపడిందని జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ తెలిపారు. రక్తపరీక్షల్లో వారికి సికిల్ హీమోగ్లోబిన్ డి– పంజాబ్ అనే అరుదైన వ్యాధి సోకినట్లు గుర్తించామని తెలిపారు. ఇది చాలా అరుదైన వ్యాధిగా చెప్పిన కిరణ్ కుమార్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒక్కటే సరైన చికిత్సని చెప్పారు. అయితే ప్రస్తుతం జీజీహెచ్‌లో అలాంటి విధానం అందుబాటులో లేదని వివరించారు. ఎర్రరక్తకణాలను ఎక్కించడం ద్వారా తాత్కాలికంగా సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇద్దరు చిన్నారుల్లో ఈ అరుదైన వ్యాధి గుర్తించిన నేపథ్యంలో,శ్రీరాంపురం తండా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న చిన్నారులు అందరికీ రక్తపరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని జీజీహెచ్ పెథాలజీ డాక్టర్లు తెలిపారు. బ్లడ్ టెస్టుల ద్వారానే ఇంకా ఎంతమందిలో ఇలాంటి సమస్య ఉందో తెలుస్తుందని చెప్పారు. ఇక ఈ వ్యాధిసోకిన వారిలో ఎర్రరక్తకణాల సంఖ్య తగ్గిపోతుందని.. తాత్కాలికంగా వారికి ఎర్రరక్తకణాలను ఎక్కిస్తే ఉపశమనం ఉంటుందని వివరించారు. పూర్తిగా నయం కావాలంటే మాత్రం బ్యోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒక్కటే పరిష్కారమని చెప్తున్నారు.

### అసలు ఏంటీ సికిల్ హిమోగ్లోబిన్ డి– పంజాబ్?

ఇదో రకం జన్యుపరమైన వ్యాధి. తల్లిదండ్రుల్లో ఈ వ్యాధి ఉంటే పిల్లలకు సంక్రమించే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధి సోకిన వారి రక్తంలో హిమోగ్లోబిన్ 5% కన్నా తక్కువగా ఉంటుంది. ఎర్రరక్తకణాల సంఖ్య తగ్గుతూ ఉంటుంది. దీంతో తరుచుగా ఆరోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. త్వరగా అలిసిపోతుంటారు. బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ద్వారా మాత్రమే ఈ వ్యాధిని నయం చేయవచ్చు. ఈ వ్యాధి పాకిస్థాన్, ఇండియాలోని పంజాబ్ ప్రాంతం, ఉత్తర చైనా, ఉత్తర అమెరికా, లాస్ ఏంజెల్స్ ప్రాంతాల్లో కనిపిస్తూ ఉంటుంది. మనదేశంలో పంజాబ్ ప్రాంతంలో అప్పుడప్పుడూ ఇలాంటి కేసులు వెలుగుచూస్తూ ఉంటాయి. దీంతో దీనిని సికిల్ హిమోగ్లోబిన్ డి– పంజాబ్ అని పిలుస్తుంటారు.

### వైద్య పరీక్షలు నిర్వహించాలి

ఈ వ్యాధి సోకిన ప్రాంతం శ్రీరాంపురం తండా సమీపంలో గల అన్ని గ్రామాలలో చిన్నారులకు రక్త పరీక్షలు నిర్వహించి తగు చర్యలు చేపట్టినట్లయితే వ్యాధి ఉధృతం కాకుండా ఉండే పరిస్థితులు వస్తాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పల్నాడు జిల్లా వైద్య శాఖ యంత్రాంగం త్వరితగతిన చర్యలు చేపట్టి సమస్యకు పరిష్కార మార్గాలు వెతకాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.